మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 24.11.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12+8+16/12 Pages: 12 +8+16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 149 ‖ వెల (Price) రూ.6.50 | ద్వాదశి

శుక్రవారం, సూర్యోదయం: 6-26, సూర్యాస్తమయం: 5-39. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి రాత్రి 7-06 వరకు. నక్షత్రం: రేవతి సాయంత్రం 4-01 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 10-32 నుంచి పగలు 12-02 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-40 నుంచి ఉదయం 9-25 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-24 నుంచి పగలు 1-09 వరకు. అమృతకాలం: పగలు 1-44 నుంచి పగలు 3-15 వరకు. తులసి కల్యాణం, క్షీరాబ్ది ద్వాదశి.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## ప్రకాశ్‌రాజ్‌కు ఈడీ సమన్లు

ప్రచారకర్తగా వ్యవహరిస్తున్న ప్రణవ్ జ్యువెలరీపై మనీలాండరింగ్ ఆరోపణలు

విచారణకు రావాలని దర్యాప్తు సంస్థ పిలుపు

బీజేపీపై తరచూ ప్రకాశ్‌రాజ్ విమర్శలు

› 11



• దుబ్బాక : కాంగ్రెస్ సభలో మిగిలింది దుబ్బే!



గురువారం దుబ్బాకలో కాంగ్రెస్ సభ జనంలేక ఖాళీగా కనిపించిన దృశ్యమిది

• జమ్మికుంట: ఖాళీ కుర్చీలకే రేవంత్ ప్రసంగం



జమ్మికుంటలో గురువారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్ మాట్లాడుతున్న సభలో ఖాళీ కుర్చీలు

• నిజామాబాద్: నడ్డా సభ అడ్డం దిడ్డం



నిజామాబాద్‌లో గురువారం బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా సభలో జనంకన్నా ఖాళీ కుర్చీలే ఎక్కువగా కనిపిస్తున్న దృశ్యం

## జాతీయ పార్టీలకు

# జనం రాలే!

## వచ్చినోళ్లు ఆగలే!!

### బీజేపీకి రాం రాం.. కాంగ్రెస్‌కు దూరం దూరం

- నిన్న ఖర్గే, నేడు నడ్డా.. బహిరంగ సభల్లో ఖాళీ కుర్చీలే
- కాంగ్రెస్, బీజేపీ జాతీయ అధ్యక్షులు వచ్చినా రాని జనం
- బీజేపీ నిజామాబాద్ సభలోనూ సగానికి సగం ఖాళీ
- మూడుచోట్ల టీపీసీసీ చీఫ్ సభలూ జనం లేక వెలవెల
- రేవంత్ స్పీచ్‌కు ముందే ఎక్కడికక్కడ జారుకున్న జనం
- ఆపేందుకు నాయకుల తంటాలు.. అయినా ఆగని ప్రజలు
- పిడికెడుమంది కార్యకర్తలతోనే మమ అనిపిస్తున్న నేతలు
- కాంగ్రెస్ ఓటమికి సభలే సంకేతమంటున్న విశ్లేషకులు › 7

జాతీయ పార్టీలకు తెలంగాణలో స్థానం లేదని జనం తేల్చిచెప్తున్నారు. బుధవారం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభకు ప్రజలు రాలేదు. గురువారం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సభకూ జనం హాజరుకాలేదు. అటు తమకు ఎదురులేదని కోమటిరెడ్డి ప్రచారం చేసుకుంటున్న నల్లగొండ సభలోనూ.. ఇటు బీజేపీ ఎంపీ అర్వింద్ ప్రాతినిధ్యం వహిస్తున్న నిజామాబాద్‌లోనూ ఇదే పరిస్థితి. ఆయా పార్టీల జాతీయ అధ్యక్షులు హాజరైనా జనం అటువైపు తొంగిచూడలేదు. ఇక పీసీసీ అధ్యక్షుడి సభల్లో ప్రసంగాలు వినేందుకు జనం కరువయ్యారు. గురువారం దుబ్బాక, మానకొండూర్, జమ్మికుంట మూడుచోట్లా రేవంత్ సభల్లో ఖాళీ కుర్చీలే కనిపించినయ్. జనం రాలేదు.. వచ్చినోళ్లు ఆగలేదు! ఇది ఢిల్లీ పార్టీలకు తెలంగాణ ప్రజలిస్తున్న స్పష్టమైన సంకేతం. సోషల్‌మీడియాలో గాలి.. క్షేత్రస్థాయిలో ఖాళీ! అదే సమయంలో బీఆర్‌ఎస్ సభలకు జనం పోటెత్తుతున్నారు. కేసీఆర్ సభలు జనసునామీలను తలపిస్తుంటే.. కేటీఆర్, హరీశ్ వంటి నేతల రోడ్‌షోలకు అశేష జనాదరణ, విశేష ప్రజాస్పందన కనిపిస్తున్నది.

## కేసీఆర్‌కు జై కొట్టిన జహీరాబాద్





# ఆదమరిస్తే చీకటి రాజ్యమే

కాంగ్రెస్‌ను నమ్మితే కర్ణాటక గతే!

రైతులకు 3 గంటల కరెంటే దిక్కైతది

3 గంటల కరెంట్ ఇస్తే ఒకేసారి లోడ్‌తో ట్రాన్స్‌ఫార్మర్లు పటాకుల లెక్క పేల్తయ్

మళ్లీ పరిశ్రమలకు పవర్‌హాలిడేలు

కాంగ్రెస్‌ది కొంపలగుత్త యవ్వారం

మన వేలితో మన కన్నే పొడిపిస్తరు

ధరణిని తీసేస్తే దళారుల రాజ్యమే..

నిరుపేదల పక్షాన నిలిచిన బీఆర్‌ఎస్

దొరలవాడల్లా మారిన దళితవాడలు

హిందూముస్లింలు మాకు రెండు కండ్లు

ఢిల్లీకి గులాములం కాదు.. ప్రజలే బాస్‌లు

బీఆర్‌ఎస్ ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ › 2



## కాంగ్రెస్‌కు ఓటేస్తే రియల్ ఢమాల్

అధఃపాతాళానికి భూముల ధరలు

కాంగ్రెస్ పాలనలో బెంగళూరు రియల్ ఎస్టేట్ 28% పతనం

సుస్థిర పాలనతోనే తెలంగాణ ప్రగతి

మాది 4ఎస్ అభివృద్ధి మాడల్

కేంద్రంలో అరాచక ప్రభుత్వం.. › 4

అయినా రాష్ట్రం సమగ్రాభివృద్ధి

అనేక రంగాల్లో దేశానికి ఆదర్శం

మంత్రి కే తారకరామారావు వెల్లడి




## బెంగళూరులో రియల్టీ

# ఉల్టా పల్టా

- సిలికాన్ సిటీలో భారీగా పడిపోయిన భూముల ధరలు
- ఆర్నెల్ల కాంగ్రెస్ పాలనలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు
- రెసిడెన్షియల్, కమర్షియల్.. అన్ని భూముల ధరలూ పతనం
- వెస్టియన్, సీబీఆర్ఈ, కుష్మన్ అండ్ వెక్‌ఫీల్డ్, అనరాక్ వంటి ప్రఖ్యాత రియల్ ఎస్టేట్ సంస్థల నివేదికలే రుజువు
- కాంగ్రెస్ సర్కారుపై మండిపడుతున్న బెంగళూరు రియల్టర్లు
- పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో హైదరాబాద్‌లో రియల్ బూమ్
- రియల్‌ఎస్టేట్ రంగంలో టాప్ ప్లేస్ దిశగా భాగ్యనగరం › 11

## కాంగ్రెస్‌తో హైడర్‌బాద్

4 దశాబ్దాల పాలనంతా కర్ఫ్యూలే

2,703 ఘటనలతో నెత్తురోడిన నగరం

ఏమరపాటుతో ఓటేస్తే అశాంతి, అల్లర్లు



లుంబినీ, గోకుల్ చాట్, మక్కా మసీద్‌లో పేలుళ్లు

శాంతిభద్రతల్లో నాటి కాంగ్రెస్ సర్కారు విఫలం

ఇతర రాష్ట్రాల్లోనూ హస్తం పార్టీ ప్రభుత్వాలు ఫ్లాప్

నేరాలకు అడ్డాగా మారిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు

తెలంగాణలో మళ్లీ పాగాకు కాంగ్రెస్ నేతల కుట్రలు

ఆదమరిచి ఓటేస్తే, మళ్లీ హైదరాబాద్‌లో కల్లోలమే

భద్రతలేకపోతే పెట్టుబడులకు కంపెనీలు వెనుకంజ

అభివృద్ధి పడకేస్తే దివాలా దిశగా తెలంగాణ? › 5





